# W.W.W. ఎన్ముని.కామ్

**జి.పద్మావతి**

"అబ్బా, ఎంత అందమైన అమ్మాయి!.. బాపూగారి బొమ్మలా, కృష్ణశాస్త్రి కవితలా... ఆహా!.. ఆ చార డేసి కళ్లు, సంపెంగ ముక్కు... ఆ బారు జడని ముందుకు లాక్కుని, ఆ జడ చివర్లో పట్టుకుని మాట్లాడుతుంటే.... ముగ్ధమోహనంగా, అపరంజి బొమ్మలా ఉంది...."

ఆ రూపమే మనసులో ముద్రపడిపోయిందే!!

"ఆ రూపం అలా ప్రక్కన పెడితే!... ఆ ధైర్యం! ఎంత బాగా అనర్గళంగా మాట్లాడింది. సమస్యను చిటికెలో పరిష్కారం చేసేసింది!..."

"ఆ అందాల భరిణ ఇప్పటి కవులు పోలుస్తున్నట్లు కంప్యూటర్‌తో తయారవ్వలేదు. సత్యభామా, రుక్మిణి ఇంకా ఎందుకు?... ముమ్మూర్తులా లక్ష్మీదేవితో కలిసి ఆమెలా పుట్టారేమో?!... ఎవర్ని వరిస్తుందో... ఏ ఇల్లు అదృష్టం చేసుకుందో... ఆ సత్యభామ వేరే ఇంటికి వెళ్ల కూడదు.. అలా జరగనివ్వను... తను నా మనసులో నిండిపోయింది...."

"అమ్మా"...!! గట్టిగా భుజాలు పట్టి కుదిపాడు శివరామ్ తల్లిని. ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చింది వర్ధనమ్మ.

"ఏమిటమ్మా, కవులంటావు, కోడలంటావు... నిన్న పెళ్లి దగ్గర్నుండి వచ్చాక నువ్వు ఈ లోకంలోనే లేవు!"... ఎవర్ని కలవరిస్తున్నావు."

"అవున్రా... శివుడూ నేనూ మనసు పడ్డాను... కానీ మాట ఇస్తుందో లేదో..." వేదాంతిలానే అంది వర్ధనమ్మ.

"అమ్మా! ఎక్కడైనా కొడుకు మనసుపడి ప్రేమిస్తే తల్లికి చెప్తాడు! నువ్వు మనసు పారేసుకోవడం ఏవిటే?!.. అసలేం జరిగింది చెప్పు"... అంటూ కుర్చీ లాక్కుని తల్లిదగ్గరగా కూర్చున్నాడు.

"ఒరే కన్నా!.. బాబాయింట్లో పెళ్లికి వెళ్లానా? పెళ్లి కూతురు తరపు చుట్టాలంట, చాలా బావుందిరా! పాత సినిమాల్లో సత్యభామ పాత్రలో జమునలా ఉంది. ఆ ఠీవి.. ఆ దర్పం.. ఆహా..." ఒరేయ్ కన్నా ఒప్పుకో, పెళ్లి చేసుకో..."

"అసలు సంగతి చెప్పనా"... గట్టిగా అరిచాడు.

"పట్టు పావడా వేసుకుని, పొడవాటి జడ.. ఆ రంగూ...,

"అదంతా అయిపోయింది!!..." కోపంగా చూశాడు తల్లి వంక.

"పెళ్లిలో అబ్బాయి తరఫు వారు.. అదే మన బాబాయి తోడల్లుడి మావగారు 'కంద బచ్చలి' కూర వడ్డించలేదని గొడవ మొదలుపెట్టాడు. అది చిలికి చిలికి పెద్దదవ్వబోతే ఆయన దగ్గరకెళ్లి "చిన్నకూర," కోసం మీ విలువ తగ్గించుకుంటారెందుకంకుల్, ఇరవై రకాలున్నాయి.. తినండి... వరదలొచ్చి బచ్చలి కొట్టుకుపోయిందట తెలుసా? మీ మాట విందనుకోండి... మా పెళ్లికూతురు అసలే తిక్కది, రోజూ ఆ కూరే మీకందరికీ వండి పెట్టినా పెడుతుంది."... అని అవి ఇవే చెప్తూ కొసరి కొసరి వడ్డించిందిరా శివుడూ"

ఆ గొడవలోనే మన బాబాయి బావమరిది లేడూ అతనేమో "ముందుసారి 'కాఫీలు' పంపారు కానీ రెండోసారి "కాపీలు" పంపించారు అందులో పాలే లేవు..." అని మొదలు పెట్టి గొడవ చేయబోయాడ్రా కన్నా..."

అపుడా పిల్లా... "తప్పు తప్పు" అని చెంపలేసుకుంది వర్ధనమ్మ. పిల్లేమిటి అనకూడదు అనుకుంది.

అపుడా సత్యభామ అక్కడే ఉన్న పాపని పిలిచి "ఆ కనిపించే అంకుల్ పేరేమిటో ఈయనకంట చెప్పమ్మా అంది."

"పానకాల బిందంకుల్" అని వెళ్లిపోయిందా పిల్ల. ఇంతకీ ఆయన పేరు 'సదాశివ సుబ్రహ్మణ్యశాస్త్రిట'. ఏదో పెళ్లిలో పానకం బిందెలు చిన్నవిగా ఉన్నాయి అని గొడవ చేయబట్టి అతనికా పేరు ఫిక్స్ చేశార్ట." కాసేపు ఊపిరి పీల్చుకుంది వర్ధనమ్మ.

"అదిగో ఆయన పేరు కంద బచ్చలంకుల్, మీ పేరేమో 'కాపీలు' అని పెట్టేస్తారు"... అని చెప్పి గొడవ పెద్దది కాకుండా చేసి అందరి మార్కులూ కొట్టేసింది. చకచకా తిరగుతూ పనులను చక్కపెట్టి నా మనసే కొట్టేసింది.!...."

"అమ్మా, నేనూ చూశాక నీ మనసు పారేసుకోలా పోయావా?!"

"నాకిదేం నచ్చలేదు! అయిందేదో అయింది వచ్చి చూస్తాం అని ఫోన్ చేసి చెప్పు." అన్నాడు.

ధన్‌మని పైకి లేచింది వర్ధనమ్మ. "ఎంత అవమానం!! ఎంత అపరాధం! ఏమైనా అనుకుంటుంది నా కోడలు. నా పరువూ పోతుంది. ససేమిరా వీల్లేదంతే!" అని బల్లగుద్ది మరీ చెప్పింది.

ఏ విషయంలోనూ తల్లి మాట కాదనని శివరామ్ "పేరైనా చెప్పమ్మా! ఏం చదివిందీ?..." అనడిగాడు.

పార్వతీదేవి పేరు, నీ కన్నా ఎక్కువే చదివుంటుంది! తను ఈ ఇంటి కోడలు అంతే..." అని తన సంబంధం మాట్లాడిన విషయం కొడుక్కి చెప్పకుండా వంటింట్లోకి వెళ్లిపోయింది.

○○○

"పగలే వెన్నెలా... జగమే ఊయలా.... సెల్‌ఫోన్ రింగవుతుంటే వర్క్ లోడ్‌లో ఉన్న శివరామ్ చుట్టూ చూసుకుని హయ్యో! అమ్మకీ జమునగాని పిచ్చేంటో, అనవసరంగా పాటలు డౌన్‌లోడ్ నేర్పినట్లున్నాను. అని విసుక్కుంటూనే ఫోన్ ఎత్తాడు.

"ఒరే..కన్నా, నువ్వు అర్జెంటుగా ఒక పూట సెలవు పడేసి ఉన్న పళంగా వచ్చేయ్!" అని ఠపీమని పెట్టేసింది. ఇంటికెళ్లేసరికి అమ్మ ఒకటే హడావుడి పడ్తోంది. శివరామ్ చేతిలో క్యారియార్ లాక్కుని "ఆ అమ్మాయి నిన్ను చూడాలందిట! ఈ ఊళ్లోకి ఏదో పని మీద వస్తున్నార్ట నువ్వు రడీ అవ్వు!" మళ్లీ ఆర్డరేసిందావిడ."

"ఇలా చేస్తే నువ్వు లోకువైపోతావు, నేను సన్యాసినైపోతానే!" బాధగా అన్నాడు శివరామ్. "వాళ్ల పెద్దాళ్లకైనా ఉండాలి కదా!, నువ్వు మరీ గారాం చేస్తున్నావు... ఇంకా ఏం జరగనున్నయో ఈ ఇంట్లో వింతలూ విడ్డూరాలు కూడా" అని సణుక్కున్నాడు తనలో తను.

"ష్"... మాట్లాడకు, వింటే బాధపడ్తుంది. గో, గో, గెట్ రడీ ఫర్ గెట్ టుగెదర్" అని చెప్తూనే కర్టెన్లూ అవీ సర్దేసుకుంది.

○○○

"మా వాడు కొంచెం రిజర్వుడు గిరిజా, చదువు.. ఆఫీసు, ఇల్లూ తప్ప ఏం తెలియదు వెధవకి... ఏదీ వాడికి చెప్పకూడదు... చేయించేయాలి అంతే...", చెప్పుకెళ్లిపోతుంది వర్ధనమ్మ. కానీ, "ఒకటే భయాలు, ప్రశ్నలతో విసిగిస్తాడు, ఎక్కువగా ఆలోచించేస్తాడు!"...

"కన్నా, ఒక్కసారిలా రా...!" అమ్మ మాట విని వెనక్కి తిరిగేసరికి 'టీ' పట్టుకుని నిలబడిందామె.

"షాక్"... "నిజ్జంగా స్టన్నింగ్ బ్యూటీ"... 'అమ్మ మనసు ఎందుకు పారేసుకుందో ఇప్పుడే తెలుస్తుంది' అనుకున్నాడు మనసులో! "హాయ్!"... ఐయామ్ గిరిజ...ఎమ్మే.. లిటరేచర్" అని చేయందించింది.

కప్పు కిందకొదిలేసి చేయందుకున్నాడు శివరామ్. గలగలా నవ్వింది గిరిజ. వారం రోజుల తర్వాత శ్రీనివాసుని సన్నిధిలో అంగరంగ వైభవంగా గిరిజా శివరామ్‌ల పరిణయం జరిగింది.

○○○

కోడల్ని పూవు కన్నా సుకుమారంగా చూసుకునేది వర్ధనమ్మ. తన ఊళ్లో మానేసి అత్తగారి ఊరిలో ఒక జూనియర్ కాలేజీలో ఇంగ్లీషు లెక్చరర్‌గా చేరింది గిరిజ. తల్లిని చులకన చేస్తుందేమో అని భయపడ్డాడు శివరామ్. కానీ ఆమె ప్రవర్తనతో అతని ఆలోచన తప్పు అని నిర్ణయించుకున్నాడు. ఆరు నెలల తరువాత ఒక రోజు "మనం తల్లిదండ్రులవుతున్నాం, ఇంకా బాధ్యతగా ఉండాలి రేపు చెకప్‌కి వెళుతున్నాను. వస్తే రండి" అంటూ చకచకా చెప్పేసింది.

"అవునా! అంటూ ఆనందంగా దగ్గరకు రాబోయిన శివరామ్‌ని పెళ్లయితే పిల్లలొస్తారు... ఇదేమంత వింతా?! కానీ మన బేబీ తెలివిగా పుట్టాలి.. ఒక ఐన్‌స్టీన్, ఒక పైథాగరస్ ఒక అమర్త్యాసేన్, ఒక కల్పనా చావ్లా ఇలా విడివిడిగా కాకుండా అందరూ కలిసి పుట్టేలా మొక్కుకోండి...." అని వెళ్లిపోయిందల్లా వెనక్కి వచ్చి రోజూ యోగా కెళ్తున్నాను బేబీ బావుండాలని!" అనంది. "గుడ్లు తేలేశాడు శివరామ్" అమ్మకి ఎదురొచ్చిందీ గిరిజ.. 'ఎవరైనా ఏదో ఒక్కదాంట్లోనే పండితులవుతారు.. ఇదేం కోరిక'.. అనుకున్నాడు, బుర్రగోక్కున్నాడు.

"త్వరగా పడుకోండి, రేపు మీతో పనుంది!" ఆర్డరేసింది గిరిజ.

○○○

"తొందరగా నిద్రలేవండి అర్జెంటు మేటరు... చాలా ఇంపార్టెంట్" భార్య గట్టిగా కుదిపేసింది శివరామ్‌ని.

"ఎవరు? ఎవరు... ఏమయింది?... అమ్మకి బాలేదా?!..." ఖంగారుగా అడిగాడు.

"నాకేం కాదురా కన్నా... నీ కొడుక్కి కూడా గిరిజలాంటి పిల్లని చూసి, పెళ్లి చూసి తీరిగ్గా చచ్చిపోతాను." అంది వర్ధనమ్మ.


"సరే గానీ మనం తొందరగా వెళ్లాలి! రడీ అవండి.." అంది గిరిజ.

"ఏదీ చెప్పరు.. రడీ అవ్వు అంటారు... కొన్నాళ్లకి మిమ్మల్ని ఫాలో అవడం తప్ప ఏమీ రాదేమో నాకు" కోపంగా అన్నాడు.

"అదీ తీతీతీ. ఎన్.ముని.కామ్ అని కొత్త ప్రాజెక్టు."

"అది వెబ్‌సైట్ అడ్రస్‌లా





ఉంది."

"అవును.. అందులో గర్భస్థ శిశువు భవిష్యత్తు బాగుండేలా తర్ఫీదు ఇస్తారు." అనంది గిరిజ.

ముగ్గురూ మాట్లాడుకుంటూనే ఆటోలో ఒక చోటకె ళ్లారు. "నారద మునీంద్ర ఆశ్రమం" అని పెద్ద గేట్‌పైన పేరు రాసి ఉంది. ఇద్దరూ లోపలికెళ్తుంటే శివరామ్ చుట్టూ చూస్తున్నాడు. సిటీకి చాలా దూరం అనుకుం టాను నిశ్శబ్దంగా ఉంది.

గేట్‌కి రెండు వైపులా పూలదండలతో నుంచున్న ట్లుగా రెండు శిల్పాలు, గంధర్వ కన్యల్లా తీర్చిదిద్ది ఉన్నాయి.

అక్కడ నుండి ఆఫీసు రూంకి వెళ్లారు. అక్కడ శివ రామ్‌కి ఒక ఫారం ఇచ్చారు. "దీన్ని పూర్తి చేయండి." ఆమె వినమ్రంగా ఒంగి చెప్పింది. బయోడేటా అంతా అయ్యాక పిల్లాడు (లేదా) పిల్ల పేరు...సడ న్‌గా లేచి నుంచున్నాడు.

"ఇంకా పుట్టలేదు కదండీ" అమాయ కంగా అడిగాడు.

"ఇక్కడ పెట్టేయాలి... రూలంతే... మీరాయనకు ఏం చెప్పలేదా? విసుగ్గా గిరి జనడిగింది నర్సు"...

"ప్రహ్లాద్ కుమార్!" అని రాయరా. కన్నా" వర్ధనమ్మ అంది తొందరపె డ్తూనూ..

"హయ్యో, నేను హిరణ్యకశిపుడినా?! బాలేదమ్మా, అయినా ఆడపిల్లయితే..."

"ఇలియానా" అని రాయండి. కావ లిస్తే తర్వాత మార్చుకోండి" స్పీడుగా అంది నర్సు. అగమ్యగోచరంగా ఉందత నికి. ఆ అంకం పూర్తయ్యాక 'మీరు రండి' అని శివరామ్‌ని కోటగోడకున్న సింహ ద్వారం లాంటి పెద్ద ప్రవేశమార్గం ద్వారా లోపలికి తీసు కెళ్లింది. గాలిగోపురంలా ఉందది. చల్లటిగాలి తగిలింది. లోపలంతా సువిశాలంగా పచ్చగా ఎటు చూసినా మన సుకి ఆహ్లాదంగా ఉంది. గాలి హోరు వినపడుతుంది.

"నే చెబుతాను మీరు వినండి. ఇది నారద మునీంద్ర ఆశ్రమం. గర్భవతులు అయిన ఆడవారు ఇక్కడ సేద తీరుతారు. దానితో పాటూ కడుపులో ఉన్న పిండానికి క్షమించాలి శిశువుకు చదువు నేర్పుతాం"...

గుడ్లు తేలేసి పడిపోయాడు శివరామ్. నీళ్లు చల్లి లేపి కూర్చోపెట్టింది నర్సు.

"రెడీగా పెట్టుకున్నారా?" నీరసంగా అడిగాడు.

"అంతేగా మరి!" "రండి ఇంకా ఉంది", ఇప్పుడు నాల్గవ తరగతి నుండే ఐ.ఐ.టి, ఆసెట్‌లూ, ఈసెట్‌లకూ కోచింగ్ ఇస్తుంటే పాతికేళ్లకు ముక్కీ మూలిగీ సంపాది స్తున్నారు. అందుకనే కడుపులో ఉండ గానే కోచింగ్ ఇస్తే పదేళ్ల వయసుకే అన్నింటిలోనూ పండితులయిపో తారు"... అంటూ నీళ్లలో చేయి పెట్టింది.

"లేదండీ, ఇంక పడిపోను, నీళ్లవ సరం లేదు!" అన్నాడు అదేదో టీయా డ్‌లోలాగా???.

అతన్ని లోపలికి నెట్టి ధామ్మని తలుపేసేసింది అదింకో ప్రపంచంలా ఉంది నర్సులంతా తెల్లటి చీరల్లో ఏంజిల్స్‌లా ఉన్నారు. ఎక్కడి నుండో "పది ఎకరాల సువిశాల ప్రాంగణంలో వాయు, జల, శబ్ద కాలుష్యాలకు అతీతంగా మీ గర్భస్థ శిశువుకు పాఠాలు చెప్పబడును. మాకు ఇన్స్పిరేషన్ నారదుల వారే! లీలావతికి ఆయన బోధించబట్టే కదా ప్రహ్లాదుడు అంత గొప్పవాడయ్యాడు!" స్పీకర్లు ఎక్కడ పెట్టారో గానీ ఆకాశవాణిలా మంద్రంగా వినిపిస్తుంది. చాలామంది ఆడవారు చెట్ల కింద విశ్రాంతి తీసుకుంటు న్నారు. మళ్లీ పరికించి చూశాడు... ఆహ్లాదంగా ఉంది!

ఏంజిల్స్‌లా అమ్మాయిలు అటూ ఇటూ తిరుగుతు న్నారు.

"హు.. ఇలాంటి చోట తల్లి ఉంటే ఏమీ నేర్పకుం డానే మేధావులు పుడతారు"... గట్టిగానే అన్నాడు శివ రామ్.

గుర్రుగా చూసిందో ఏంజిల్!

"వీటికి ఒరిజినల్స్ ఎప్పుడు తెప్పిస్తారు?" ... అక్కడే ఉన్న లేడీ బొమ్మల్ని, జింకపిల్ల బొమ్మల్ని చూపించి అడి గాడు శివరామ్! 'ష్'. అంది ఏంజిల్.

"మూగవాడు పుడ్తాడేమో?! మాట్లాడక పోతే ఎలా?...

ఈ నేరేడు, మారేడు, మామిడి ఇంత పెద్ద ఉన్నాయి... ఎప్పట్నుండి పెంచుతున్నారు... ఇంత గ్రాండ్ లుక్ ఇచ్చారు... ఫీజ్ ఎంతుంటుంది"....?

"గంటకు పదివేలు, వారానికి మూడు గంటలు క్లాసులు, నాలుగు గంటలు యోగా నేర్పుతారు! కావాలంటే ఇంకా చెప్తు తారు."

"మరి నెలలు నిండిపోతే క్లాసులన్నీ నెలలో చెప్పేస్తారా.. ఇంటెన్సివ్ కోచింగా...?!" పాయింట్ పట్టేశాను చూశారా?!.. అన్నట్లుగా అడిగాడు శివ రామ్.

"అవును మీ ఆవిడది లాం....గ్ టర్మ్ కోచింగ్.. అని విసుక్కుంటూ, అందుకు ఆ ముసలావిడ కొడుకు మన స్తత్వం రాయమంటే "ఏ పనైనా గబ గబా చేయించాలి తప్ప చెప్పకూడదు, ఆ ప్రశ్నలతో అసలు విషయం ఇద్దరూ మర్చిపోతారు.." అని రాసింది... అను కుంది.

"అమ్మో, జేబుకు పెద్ద రంధ్రమే పడ్తుంది." అనుకుంటూ ఏంజిల్‌ని ఫాలో అవుతూ వేరే థియేటర్‌లోకి వెళ్లాడు.

ఎవరికి వారికి స్పెషల్ గదుల్లా కట్టారు. అద్దంలోంచి కనపడుతుంది. హార్ట్ కేర్ సెంటర్‌లో పేషంట్లలా కని పించారతనికి.

"అమ్మా.. నువ్విక్కడకెలా వచ్చావు?....."



## గతము తలచి వగచేకన్నా...

తమిళ నటుడు శరత్‌కుమార్, ప్రభుదేవాలతో ఎఫైర్‌ల విషయంలో నగ్మా పాపులర్ అయింది. అలాగే ఆమధ్య క్రికె టర్ సౌరవ్ గంగూలీతో కూడా చెట్టాపట్టాలేసుకుని తిరి గింది. కానీ ఏదీ పెళ్లిదాకా రాలేదు. ఇన్నాళ్లకి ఆమెకీ జీవి తంలో సెటిలవాలనే ఆలోచన వచ్చిందిట. 'నన్ను నిజంగా ప్రేమించే మనిషి కోసం ఎంతగానో ఎదురుచూసాను. కానీ నాకు తగిన జీవితభాగస్వామి నాకు దొరకలేదింతవరకూ. జ్యోతికలాగే నేనూ పెళ్లాడి, పిల్లల్ని కనాలని నాక్కూడా ఎందుకుండదు చెప్పండి. కానీ అలాంటి వ్యక్తి నాకు తారస పడాలి కదా! అయినా గతించిన దాన్ని తల్చుకుని బాధపడ్డం బాగోదు. భవిష్యత్తుని ఆశాజనకంగా చూడ్డమే నేర్చుకోవాలి' అంటూ వేదాంతం వల్లిస్తోంది నగ్మా.

"మేము మూడు రోజుల్నుండి ఇదంతా చూస్తున్నాం. ఈ రోజు నీ అవసరం ఉండి తీసుకు వచ్చాం. అదిగో గిరిజ ఆ బెడ్ మీద ఉంది!" అని పక్క నున్న గది చూపించింది..

గిరిజ ఇంకా అప్సరసలా ఉంది తెల్లటి పాలనురుగు లాంటి బట్టలు వేశారు ట్రాన్స్‌లో ఉన్నట్లుగా ఉంది.. హంస తూలికను పోలినట్లుగా మంచం ఉంది. యువ రాణి ఫోజులో పడుకుంది. ఆదివారం, తెలుపు, సూర్యుడు... అగ్ని

సోమవారం తెలుపే, చంద్రుడు... చల్లదనం వెన్నెల - మంగళవారం ఎరుపు... ఇలా ఇంకా రూం టెంపరేచర్ మారుస్తూ, బోర్డు మీద రాసినవి ఒక ఏంజిల్ మాటలతో చెప్తుంది. ఇంకో గంధర్వ కన్య ఆంగ్లం నేర్పుతుంది!...

"'అవి వీళ్లు వినాలటరా.. పొట్టలోకి కంప్యూటర్ల ద్వారా వైబ్రేషన్... లైట్ మేగ్నట్ వేవ్స్ ద్వారా బిడ్డకి ఫలానా విషయం గురించి తెలియజేస్తారట. దాని వల్ల తొందరగా అంటే ఏడాది లోపే రంగులు గుర్తించడం, మాటలు... పద్యాలు, నిర్దిష్టన్న నైపుణ్యాలు, లెక్కలు టక్కున వంటపట్టించుకుని, అన్ని సెట్స్ రాసేసి పండితు లయిపోతారటరా కన్నా!!... వర్ధనమ్మ తను తెలుసుకున్న దంతా చెబుతోంది.

తరువాత తండ్రి స్థానంలో శివరామ్‌ని రూంలోకి తీసుకెళ్లి, అవే బోర్డు మీద రాసినవి చెప్పించింది ఏంజిల్.

"ఆహా! ఈ ఏంజిల్ స్వరం ఎంత ఇంప్రెసివ్‌గా ఉంది... కడుపులో బిడ్డ నిజ్జంగా వినేంత బావుంది!" అనుకు న్నాను.

"హలో, రండి మీ పనైపో యింది...." అంటూ చేయి పట్టుకుని బయట కూర్చోపెట్టింది నర్సు.


ఒక గంట తర్వాత గిరిజ, తల్లి బయటికొచ్చారు. క్లాసులయ్యాక ఆ చెట్ల నీడన యోగా చేయిస్తారట. క్లాసు లేమో కానీ ఆ ప్రసన్నమైన వాతావర ణానికి గిరిజ మాత్రం ప్రసన్నంగా ఇంకా అందంగా కనపడింది శివరా మ్‌కి.

ooo

ఒకానొక మంచి ముహుర్తంలో వాళ్ల డాక్టర్లే ఆమెకి సిజేరియన్ చేసి బిడ్డను తీశారు.

"హమ్మయ్య, చంటి పిల్లాడిలానే ఉన్నాడు! థాంక్ గాడ్! తండ్రీ, వెంకటే శ్వరా వీళ్ల పిచ్చికి పిల్లాడు బలి కాకుం డానే ఉంటే నేను కొండకి మెట్లెక్కి వస్తాను!" అని దణ్ణం పెట్టుకున్నాడు.

వర్ధనమ్మ అందరికీ మా మనవడు అంతటి వాడు! ఇలా చేశాడు! అలా చేశాడు అని చెప్తూనే ఉండేది.



"కంప్యూటర్ మీటలు నొక్కేస్తున్నాడా!".. కొడు కుతో అంది.

"నా మొహం తల్లి వళ్లో ఉంటే ఏదైనా పాడుచే స్తారు!" అనుకుంటూ "చిన్నపిల్లలందరూ అంతేనమ్మా!" అన్నాడు.

"కాదురా రంగులు గుర్తుపడుతున్నాడు... ఎర్ర బాటిల్లో పాలు పోస్తే తాగట్లేదు!"... మురిపెంగా చెప్పింది.

"నన్ను గుర్తుపడతాడా?!"... అతనికి ఏదో భయం. అలా ఏడాది పిల్లాడయ్యాడు ప్రహ్లాద్.

ooo

ఆరు నెలల తరువాత శివరామ్ కొడుకుని తీసుకుని బయటికెళ్లాడు. "ఎండగా ఉంది తొందరగా ఇంటికెళ్లిపోదాం!" ముద్దుగా అన్నాడు.

"లేదు.. ఎండ చల్లగా ఉంది డాలీ!...

"కాదురా.. మండిపోతుంది" సాయంత్రం వద్దాం... చల్లగా ఉంటుంది... పార్కులో ఆడు కుందువు గాని!...

"డాలీ.. సాయంత్రం వేడిగా ఉంటుంది. నిన్న ఆదివారం. సండే టుడే ఈజ్ మండే... మండిపోతుంది.. టూస్ డే.. అంతా తెలుపే...

మిథ్య!!!... వచ్చీ ????రాకుండా మాట్లాడాడు.

"అదేంట్రా... అతనికి గుండెల్లో దడగా ఉంది."

"అవును! అమ్మ చెప్పింది... రాత్రి అంటే చీకటి, నలుపు ఏం లేదు... పగలు అంతా తెలుపే... మిథ్య..!"

"మళ్లీ అదే డైలాగ్!"

"అమ్మా!... గిరిజా.. వీడి చదువు వికటించిందే... ఏవేవో చేసి వీడి బుర్ర పాడుచేశారు... వేదాంతం చెబు తున్నాడు... అంటూ గట్టిగా అరిచాడు.

చల్లటి నీళ్లు మొహం మీద పడేసరికి మెలకువ వచ్చిందతనికి.

"ఏమిట్రా!? అలా కలవరిస్తున్నావు... తెల్లవారి ఆరు న్నర అయింది! తల్లిమాటకు ఇహలోకంలోకి వచ్చాడు

## మొహమాటమే లేదండి

'మిస్టర్ మేధావి' సినిమా తనకి మళ్లీ మంచి పేరు తెస్తుందని చెబుతోంది జెనీలియా. శృతి మించని విధంగా గ్లామర్ ప్రదర్శనలో తప్పులేదు కానీ మరీ ఓవర్ అయితే మాత్రం ఒప్పుకునేది లేదని కచ్చి తంగా చెప్పే జెనీలియా ఇటీవల ఓ హిందీ చిత్రాన్ని ఈ కారణంగానే తిరస్కరించిందిట. తుషార్ కపూర్ హీరోగా నటించే ఈ సినిమాలో తన పాత్ర కూడా ఎంతో బావున్నా- అక్కడక్కడ కాస్త ఎక్కువ సెక్సీగా కనిపించాలని నిర్మాతలు చెప్పడంతో కుదరదని మొహమాటం లేకుండా ఆ ఆఫర్‌ని వదులుకుందిట జెనీలియా.

శివరామ్.

"అమ్మో!... కలా.. ఇలాంటివి భవి ష్యత్తులో జరిగితే.. అమ్మో! భావి భారత పిండాల్లారా.. ఛి ఛీ...సారీ, .. శిశువు ల్లారా.. తస్మాత్ జాగ్రత్త... అనుకు న్నాడు.

"అవును గిరిజ ఏదమ్మా?!...

"యోగాకెళ్లింది... నిన్నూ రమ్మంది... ఆరోగ్యం బావుంటుందట."

"చెడ్డ ఆరోగ్యం గురించా.." ఆతృ తగా అడిగాడు.

"నేనెప్పుడూ చేస్తాను.. నేను ఆరో గ్యంగా ఉంటే బేబీ బావుంటుంది. దానికి వేరే ఏమీ అక్కర్లేదు!" అప్పుడే వచ్చిన గిరిజ అంది.

"హమ్మయ్య... ప్రహ్లాదుడు బాగానే ఉంటాడయితే..." అన్నాడు.

"ఏమిటీ" కోరస్‌గా అడిగిన వారి ప్రశ్నకు దొరక్కుండా వెళ్లిపోయాడు శివ రామ్.